క్లుప్తంగా

నైపుణ్యాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ లత

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌తోపాటు ఇతర జీవన నైపుణ్య విధానాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి.లత అన్నారు. డిగ్రీ పూర్తిచేసి రిలీవ్ అవుతున్న విద్యార్థులకు 'ఉన్నతి' కార్యక్రమంలో భాగంగా జాబ్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో 90 రోజుల కోర్సు నిర్వహించారు. ఈ కోర్సు పూర్తయిన సందర్భంగా సోమవారం ముగింపు సభ నిర్వహించారు. ఉన్నతి కోఆర్డినేటర్ శ్రీవిద్య మాట్లాడుతూ.. నేర్చుకున్న విషయాలతో ఇంటర్వ్యూలను చక్కగా ఎదుర్కొని మంచి ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. మాస్టర్ ట్రైనీ జి.పద్మావతి, కళాశాల అధ్యాపకులు జి.రవికుమార్, పి.అన్నాజీరావు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులు ద్రాక్షాయణి, జానకి

పొందూరు: శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 29న జరిగిన జిల్లా స్థాయి కొన్న చిన్నారావు అథ్లెటిక్స్ పోటీల్లో మండలంలోని లోలుగు కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థినులు కె.జానకి షాట్‌పుట్‌లో మొదటి స్థానం, జావెలిన్‌త్రోలో రెండో స్థానం, ఎం.ద్రాక్షాయణి షాట్‌పుట్‌లో రెండో స్థానంలో నిలిచారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ సౌమ్య, పీఈటీ రూప, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇళ్ల మంజూరుపై విచారణ

ఎల్.ఎన్.పేట: మండలంలోని మురగడలోవ గ్రామానికి చెందిన గిరిజనులకు కాలనీ ఇళ్ల మంజూరు కోసం గ్రామంలో సోమవారం విచారణ చేపట్టామని హౌసింగ్ ఏఈ కె.రమేష్ తెలిపారు. గ్రామానికి చెందిన పలువురు గిరిజనులు కాలనీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని సీతంపేట ఐటీడీఏ పీఓ కల్పనా కుమారి నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారన్నారు. పీఓ ఆదేశాల మేరకు గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టామన్నారు. ముందుగా జగనన్న కాలనీ ఇళ్ల పట్టాలు ఇచ్చేవారికి ఇళ్లు మంజూరు చేయటం జరుగుతుందన్నారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి జగనన్న కాలనీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని తహసీల్దార్‌కు లేఖ రాశామన్నారు. విచారణ నివేదిక ఐటీడీఏ పీఓకు అందజేయనున్నట్లు తెలిపారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న ఎంఈఓలు

నరసన్నపేట: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మరింతగా మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఎంఈఓలు దాలినాయుడు, శాంతారావు అన్నారు. మండలంలోని తామరాపల్లి యూపీ స్కూల్‌ను సోమవారం వార్షిక తనిఖీ చేశారు. తరగతుల వారిగా విద్యా ప్రమాణాలు పరిశీలించారు. అనంతరం ఎంఈఓలు మాట్లాడుతూ ఒకటి, రెండు తరగతుల విద్యార్థుల్లో ప్రమాణాలు బాగున్నాయన్నారు. అలాగే మిగిలిన తరగతుల్లో వెనకబడిన విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందన్నారు. వచ్చే నెలలో ఆకస్మికంగా తనిఖీ చేస్తామని, అప్పటికి అన్ని తరగుతుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలన్నారు. ఉపాధ్యాయులు పాటించాల్సిన బోధనా పద్ధతులు, మెలకువలను సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూను కచ్చితంగా అమలు చేయాలన్నారు. రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

అన్నసమారాధన



పొందూరులోని సెగిడివీధిలో అన్నసమారాధన

పొందూరు: దసరా సంబరాలు ముగింపు సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పొందూరులోని సెగిడివీధి, రాపాక, బాణాం, దళ్లిపేట, దళ్లవలస తదితర గ్రామాల్లో అన్నసమారాధనలు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

పాతపట్నం: ఈ నెల 31వ తేదీ ఉదయం పదిన్నర గంటలకు మండలంలోని ప్రహరాజపాలెంలోని ఎస్ఈబీ స్టేషన్ వద్ద ద్విచక్ర వాహనాలను వేలం వేయనున్నారు. ఈ మేరకు ఎస్ఈబీ సీఐ వై.లక్ష్మునాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎస్ఈబీ ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను వేలం వేస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు అదేరోజు ఉదయం 9 గంటలకు ఆధార్ జిరాక్సుతోపాటు రూ.1,000 ముందస్తుగా అందజేసి వేలంలో పాల్గొనవచ్చన్నారు.

అర్హతే ప్రామాణికం

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



ఆమదాలవలస రూరల్: సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్వహిస్తోందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని చింతలపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సంక్షేమం అందుతుందన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రమాణికంగా తీసుకుని పథకాలను ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్ల పాలనలో ఎంతో మేలు చేసిందన్నారు. అర్హత ఉండి పథకం పొందనివారు ఉంటే నేరుగా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లోనూ ప్రజలంతా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పేడాడ రమణమూర్తి, గురుగుబెల్లి చలపతిరావు, మెట్ట వసంత, దన్నాన రవికుమార్, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఈఓపీఆర్డీ దుంపల గోవిందరావు, ఏఓ మెట్ట మోహన్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చంద్రమౌళి, ఏపీఓ లక్ష్మీనరసమ్మ, పంచాయతీ కార్యదర్శి బి.విజయరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ విప్లవం..

కొత్తూరు: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ విప్లవం తీసుకువచ్చారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని బలద, కౌశల్యాపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ప్రజలు తెలిపిన పలు సమస్యలను పరిష్కరించాలని వెంట ఉన్న అధికారులను ఆదేశించారు. సాంకేతిక కారణాల వల్ల ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే వారికి డిసెంబర్‌లో అందజేస్తామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామ సచివాలయానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయని, ఈ నిధులతో పలు అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. బలద సర్పంచ్ సారిపల్లి భారతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, పీఏసీఎస్ డైరెక్టర్ గార రాజులునాయుడు, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, సీఐ వేణుగోపాలరావు, ఈఓపీఆర్డీ కృష్ణారావు, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు బలదలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ: అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కొల్లివలస గ్రామం వద్ద రూ.2 కోట్ల 20 లక్షల నిధులతో కొల్లివలస నుంచి పాలకొండ వరకు ఆర్‌అండ్‌బీ రహదారికి అభివృద్ధికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు, తహసీల్దార్ ఎస్.రమణారావు, పలు శాఖల అధికారులు, సిబ్బంది, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణమూర్తి, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, స్థానిక సర్పంచ్ జీడి వేణు, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌అండ్‌బీ రహదారికి శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

లబ్ధిదారులను గుర్తించండి

హిరమండలం: జగనన్న తోడు పథకానికి మండలంలోని 256 మంది లబ్ధిదారులను గుర్తించి, వారి వివరాలను వారం రోజుల్లో సేకరించాలని వెలుగు ఏపీఎం వి.శ్రీరామచంద్రమూర్తి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం వెలుగు సీసీలు, వీఓఏలతో సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారులను గుర్తించి వారికి రుణాలు అందించాలన్నారు. డ్వాక్రా సంఘాల సభ్యుల వివరాలను లోకోస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. గ్రూప్‌ల గ్రేడింగ్, మొబైల్ బుకింగ్ కీపింగ్, చేయూత ప్రగతి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు.

రైతుల వివరాలు తెలియజేయాలి

ఎల్.ఎన్.పేట: ఈ-క్రాప్ జాబితాలో పేర్లులేని రైతులు.. వారి వివరాలను తెలియజేయాలని మండల వ్యవసాయ అధికారి పైడి లతశ్రీ అన్నారు. మండలంలోని చొర్లంగి, బొత్తాడసింగి, పెద్దకోట రైతుల భరోసా కేంద్రాల్లో రైతులతో సోమవారం సమావేశమైయ్యారు. ఈ-క్రాప్ నమోదు జాబితాలను రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాటు చేశామని, ఆయా జాబితాల్లో రైతుల పేర్లు సరిచూసుకోవాలన్నారు. జాబితాల్లో పేర్లు లేనివారు భూముల వివరాలతోపాటు ఆధార్ కార్డు జిరాక్స్‌ను ఆర్‌బీకేలోని వ్యవసాయ సహాయకులకు అందజేయాలన్నారు. ఇలా వచ్చిన రైతుల వివరాలను జాబితాలో పొందుపర్చటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుంచి పంట నష్టపరిహారం పొందేందుకు, పంట దిగుబడులు విక్రయించేందుకు ఈ-క్రాప్ నమోదు తప్పనిసరిగా ఉండాలన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

మెళియాపుట్టి: ప్రతీ రైతు ప్రకృతి వ్యవసాయానికి మారడం వల్లే రానున్న తరాలకు ఆరోగ్య దాయకమైన పంటలు అందిచడమేకాకుండా.. భూసారాన్ని సైతం పెంపొందించుకునే అవకాశం ఉంటుందని కొత్తూరు వెలుగు అసోసియేషన్ సభ్యుడు నాగేశ్వరరావు అన్నారు. ఆంపురం పంచాయతీ పరిధిలోని పెంగువాడ గ్రామంలో రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు కొంతమంది అవలంబిస్తున్నట్లు తెలుసుకున్నారు. దీనివల్ల లాభాలు వివరించారు. రైతులందరూ పూర్తిస్థాయిలో ప్రకృతి సేద్యానికి మారడానికి సిబ్బంది సహకరిస్తారని, సమస్యల నివృత్తి చేసుకోవాలన్నారు. గ్రామంలోని శతశాతం రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. సర్పంచ్ జమ్మయ్య, వెలుగు అసోసియేషన్ సభ్యులు జగన్, నాగరాజు, హరిశ్చంద్ర, కల్యాణి తదితరులు ఉన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యం



నరసన్నపేట: బొరిగివలసలో మందులను పరిశీలిస్తున్న నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. పలు పంచాయతీల్లో సోమవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. స్పెషలిస్టు వైద్యులు హాజరై రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



కొత్తూరు: మాకవరంలో మందులు అందజేస్తున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సారవకోట: పెద్దలంబలో మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



జలుమూరు: తిమడాంలో మందులు పరిశీలిస్తున్న ఎంపీపీ వాన గోపి



పొందూరు: కొంచాడలో మందులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు



కొత్తూరు: మాకవరంలో వైద్యం కోసం క్యూలో ఉన్న ప్రజలు



నరసన్నపేట: బొరిగివలసలో వైద్య శిబిరానికి తనిఖీల కోసం వచ్చిన రోగులు



సారవకోట: పెద్దలంబలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

రైతు సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: రైతు సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని మాకవరం, దిమిలి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల నూతన భవనాలను, కురిగాంలో గ్రామ సచివాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్‌బీకేల ద్వారా రైతులకు పలు రకాల పథకాలు, రాయితీలు సీఎం జగన్ అందిస్తున్నారన్నారు. విత్తు నుంచి పంట విక్రయం వరకు ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



మాకవరంలో ఆర్‌బీకే భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విద్యారంగానికి అధిక ప్రాధాన్యం

కొత్తూరు: రాష్ట్రంలో విద్యారంగానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధ్యాన్యత ఇస్తున్నారని వైస్ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు అన్నారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని 78 పాఠశాలల హెచ్ఎంలకు మధ్యాహ్నం భోజన పథకం వంట పాత్రలను పంపిణీ చేశారు. జగనన్న గోరు ముద్ద పథకం ద్వారా విద్యార్థులకు పోషక విలువలతో కూడిన భోజనం పెడుతున్నారన్నారు. విద్యా శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. నాడు-నేడు-మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్‌కు దీటుగా తయారు చేశారన్నారు. ప్రాథమిక దశ నుంచే ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. ఎంఈఓలు గోవిందరావు, శ్రీనివాసరావు వైఎస్సార్‌సీపీ నాయకులు సవర రమేష్, వడమ శ్రీనివాసరావు, పడాల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వంట పాత్రలను అందజేస్తున్న వైస్ ఎంపీపీ తులసీవరప్రసాదరావు

చెత్త సంపద కేంద్రాల పరిశీలన

జలుమూరు: డివిజన్ పరిధిలో గల చెత్త సంపద కేంద్రాలు వినియోగంలోకి తెచ్చేందుకు పంచాయతీ సిబ్బంది చొరవ తీసుకోవాలని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం రిసోర్స్ పర్సన్ ఎం.శాంతి కుమారి అన్నారు. రావిపాడు, రాణ, జోనంకి, చల్లవానిపేట గ్రామాల్లోని చెత్త సంపద కేంద్రాలను సోమవారం పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలిచ్చారు. డివిజన్ పరిధిలోని నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట, బూర్జ, అమదాలవలసలో గల 202 పంచాయతీల్లో 156 చోట్ల చెత్త సంపద కేంద్రాలు పూర్తయ్యాయన్నారు. 46 చోట్ల వివిధ దశలలో ఉన్నాయన్నారు. వీటిని ప్రారంభించేందుకు సర్పంచ్‌లు, కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలన్నారు. స్థల సమస్య ఉన్న కేంద్రాల కోసం రెవెన్యూ సిబ్బందికి నివేదించి నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చల్లవానిపేట కేంద్రం వేరే చోటకు మార్చేందుకు ఆయా అధికారులతో సమన్వయం చేసి నిర్ణయం తీసుకోనున్నామన్నారు.



చల్లవానిపేటలో చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీఆర్సీ రిసోర్స్ పర్సన్ శాంతికుమారి

సీఎం జగన్‌తోనే అభివృద్ధి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే 2024లో జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని బలద గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగనే ఎందుకు రావాలంటే అనే కార్యక్రమంపై మండలంలోని గ్రామ సచివాలయం కన్వీనర్లకు సోమవారం ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. నవంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఈ కార్యక్రమాన్ని కన్వీనర్‌లు బాధ్యతగా నిర్వహించాలని కోరారు. సీఎం జగన్ పాలనతో చేసిన అభివృద్ధిని తెలిపే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, ఎల్ఎన్‌పేట కన్వీనర్ విష్ణు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, ఎల్ఎన్‌పేట చైర్మన్ కృష్ణారావు, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, సర్పంచ్ సారిపల్లి భారతి, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, కుంచాల రత్నాలు, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, గ్రామ సచివాలయం కన్వీనర్‌లు మండా రామ్మూర్తి పంతులు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కల్వర్టులు నిర్మించాలని వినతి

కొత్తూరు: మండలంలోని గూనభద్రకు చెందిన మిగుల భూములకు వెళ్లేందుకు ఉన్న రోడ్డులో తొమ్మిది చోట్ల కల్వర్టులు నిర్మించాలని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌కు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు కె.వైకుంఠరావు వినతిపత్రం అందజేశారు. కల్వర్టులు లేకపోవడంతో భూములు సాగుచేసేందుకు రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వంశధార నిర్వాసితులకు జగనన్న ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు తప్ప.. స్థలం చూపించలేదన్నారు. అధికారులు స్పందించి పట్టదారులకు స్థలాలు చూపించాలని కోరారు. కాలేజీ రోడ్డులో మురుగునీటి సమస్యకు కారణమైన ఏబీ రోడ్డులో ఉన్న కల్వర్టు మట్టితో నిండిందని, ఈ కల్వర్టును తెరిపించాలని పైడి రాజుతోపాటు పలువురు కోరారు.



జిల్లా కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు వైకుంఠరావు

వల్లభాయ్ పటేల్‌కు నివాళి

సారవకోట: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని మండలంలోని అవలింగి జెబీటీ పాఠశాల విద్యార్థులు మంగళవారం 148 ఆకారంలో కూర్చున్నారు.

పాఠశాల డైరెక్టర్ మోహనగాంధీ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా 148 ఆకారంలో కూర్చునట్లు తెలిపారు.



148 అక్షరాల ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

బాల్య వివాహాలు అభివృద్ధికి విఘాతం

ఆమదాలవలస: బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి విఘాతమని మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై చర్యల్లో భాగంగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్షించారు. కొందరు తల్లిదండ్రులు చేస్తున్న అనాలోచిత నిర్ణయాలతో సమాజానికి తీరని నష్టం జరుగుతోందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వయో పరిమితికి లోబడి మాత్రమే వివాహాలు జరిగేలా చూడాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మున్సిపల్ మేనేజర్ లక్ష్మీనారాయణ బిశాయ్, సి.హెచ్.శ్రీనివాసరావు, ఎ.వి.శ్రీనివాస్, వార్డు సచివాలయ పరిపాలన, ఆరోగ్య, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రవిసుధాకర్

రేపటి నుంచి 108 రోజులు అభిషేకాలు

హిరమండలం: మండలంలోని పెద్దకోరాడలో గల లక్ష్మీగణపతి ఆలయంలో స్వామివారికి నవంబర్ 1 నుంచి 108 రోజులపాటు అష్టోత్తర శత నామావళి, హోమాలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతీరోజు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని కోరారు.